# ద్వితీయోపదేశ కాండము 26వ అధ్యాయము

## ప్రథమ ఫలములు–పదియవ వంతులు

1 నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న దేశమునకు నీవు వచ్చి దాని స్వాధీనపరచుకొని దానిలో నివసించు
చున్నప్పుడు 2 నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న నీ భూమిలోనుండి నీవు కూర్చుకొను భూఫలములన్నిటిలోను ప్రథమ ఫలములను
తీసికొని గంపలో ఉంచి, నీ దేవుడైన యెహోవా తన నామమునకు మందిరమును ఏర్పరచుకొను స్థలమునకు వెళ్లి 3 ఆ దినములలో
నుండు యాజకునియొద్దకు పోయి – యెహోవా మన పితరుల కిచ్చెదనని ప్రమాణము చేసిన దేశమునకు నేను వచ్చియున్న సంగతి
నేడు నీ దేవుడైన యెహోవా సన్నిధిని ఒప్పుకొనుచున్నానని అతనితో చెప్పవలెను. 4 యాజకుడు ఆ గంపను నీ చేతిలోనుండి తీసికొని
నీ దేవుడైన యెహోవా బలిపీఠము నెదుట ఉంచగా 5 నీవు – నా తండ్రి నశించుచున్న అరామీదేశస్థుడు; అతడు ఐగుప్తునకు వెళ్లెను.
కొద్దిమందితో అక్కడికి పోయి పరవాసియై, గొప్పదియు బలమైనదియు విస్తారమైనదియునగు జనమాయెను.6 ఐగుప్తీయులు మనలను
హింసపెట్టి మనలను బాధపరచి మనమీద కఠిన దాస్యము మోపగా 7 మనము మన పితరుల దేవుడైన యెహోవాకు మొఱపెట్టినప్పుడు
యెహోవా మన మొఱను విని మన బాధను ప్రయాసమును మనకు కలిగిన హింసను చూచెను. 8 అప్పుడు యెహోవా బాహుబలము
వలనను చాపిన చేతివలనను మహా భయమువలనను సూచకక్రియల వలనను మహత్కార్యముల వలనను ఐగుప్తులో నుండి మనలను
9 రప్పించి యీ స్థలమునకు మనలను చేర్చి, పాలు తేనెలు ప్రవహించు దేశమైయున్న యీ దేశమును మనకిచ్చెను. 10 కాబట్టి
యెహోవా, నీవే నాకిచ్చిన భూమియొక్క ప్రథమ ఫలములను నేను తెచ్చి యున్నానని నీ దేవుడైన యెహోవా సన్నిధిని చెప్పి 11 నీ
దేవుడైన యెహోవా సన్నిధిని దానిపెట్టి, నీ దేవుడైన యెహోవా సన్నిధిని నమస్కారముచేసి, నీకును నీ యింటివారికిని నీ దేవుడైన
యెహోవా దయచేసిన మేలంతటి విషయము నీవును లేవీయులును నీ దేశములో ఉన్న పరదేశులును సంతోషింపవలెను. 12 పదియవ
భాగమిచ్చు సంవత్సరమున, అనగా మూడవ సంవత్సరమున నీ వచ్చుబడిలో పదియవ వంతును చెల్లించి, అది లేవీయులకును పరదేశు
లకును తండ్రిలేనివారికి విధవరాండ్రకును ఇయ్యవలెను. వారు నీ గ్రామములలో తిని తృప్తి పొందిన తరువాత 13 నీవు నీ దేవుడైన
యెహోవా సన్నిధిని – నీవు నాకాజ్ఞాపించిన నీ ఆజ్ఞలన్నిటి చొప్పున నా యింటనుండి ప్రతిష్ఠితమైనదానిని తీసివేసి, లేవీయులకును
పరదేశులకును తండ్రిలేనివారికిని విధవరాండ్రకును నేనిచ్చియున్నాను. నీ ఆజ్ఞలలో దేనిని నేను మీరలేదు, దేనిని మరచిపోలేదు.
14 నేను దుఃఖములో నుండగా దానిలో కొంచెమైనను తినలేదు, అపవిత్రుడనైయుండగా దానిలో దేనిని తీసివేయలేదు, చనిపోయినవారి
విషయమై దానిలో ఏదియు నేనియ్యలేదు, నా దేవుడైన యెహోవా మాట విని నీవు నాకాజ్ఞాపించినట్లు సమస్తము జరిపియున్నాను.
15 నీ పరిశుద్ధాలయమగు ఆకాశములో నుండి చూచి, నీ జనులైన ఇశ్రాయేలీయులను – పాలు తేనెలు ప్రవహించు దేశము అని నీవు
మా పితరులతో ప్రమాణము చేసినట్లు మాకిచ్చియున్న దేశమును ఆశీర్వదింపుమని చెప్పవలెను.

**Deuteronomy 26 :** ***Confession in offering the first-fruits.*** 26:1 And it shall be, when thou *art* come
in unto the land which the LORD thy God giveth thee *for* an inheritance, and possessest it, and dwellest therein; 26:2 That thou
shalt take of the first of all the fruit of the earth, which thou shalt bring of thy land that the LORD thy God giveth thee, and shalt
put *it* in a basket, and shalt go unto the place which the LORD thy God shall choose to place his name there. 26:3 And thou shalt
go unto the priest that shall be in those days, and say unto him, I profess this day unto the LORD thy God, that I am come unto
the country which the LORD sware unto our fathers for to give us. 26:4 And the priest shall take the basket out of thine hand, and
set it down before the altar of the LORD thy God. 26:5 And thou shalt speak and say before the LORD thy God, A Syrian ready
to perish *was* my father, and he went down into Egypt, and sojourned there with a few, and became there a nation, great, mighty,
and populous: 26:6 And the Egyptians evil entreated us, and afflicted us, and laid upon us hard bondage: 26:7 And when we cried
unto the LORD God of our fathers, the LORD heard our voice, and looked on our affliction, and our labour, and our oppression:
26:8 And the LORD brought us forth out of Egypt with a mighty hand, and with an outstretched arm, and with great terribleness,
and with signs, and with wonders: 26:9 And he hath brought us into this place, and hath given us this land, *even* a land that
floweth with milk and honey. 26:10 And now, behold, I have brought the firstfruits of the land, which thou, O LORD, hast given
me. And thou shalt set it before the LORD thy God, and worship before the LORD thy God: 26:11 And thou shalt rejoice in
every good *thing* which the LORD thy God hath given unto thee, and unto thine house, thou, and the Levite, and the stranger that
*is* among you. 26:12 When thou hast made an end of tithing all the tithes of thine increase the third year, *which is* the year of
tithing, and hast given *it* unto the Levite, the stranger, the fatherless, and the widow, that they may eat within thy gates, and be
filled; 26:13 Then thou shalt say before the LORD thy God, I have brought away the hallowed things out of *mine* house, and also
have given them unto the Levite, and unto the stranger, to the fatherless, and to the widow, according to all thy commandments
which thou hast commanded me: I have not transgressed thy commandments, neither have I forgotten *them:* 26:14 I have not
eaten thereof in my mourning, neither have I taken away *ought* thereof for *any* unclean *use,* nor given *ought* thereof for the dead:
*but* I have hearkened to the voice of the LORD my God, *and* have done according to all that thou hast commanded me. 26:15

Look down from thy holy habitation, from heaven, and bless thy people Israel, and the land which thou hast given us, as thou swarest unto our fathers, a land that floweth with milk and honey.

## యెహోవా కట్టడలను గైకొని నడుచుకొనవలెను

16 ఈ కట్టడలను విధులను గైకొనుమని నీ దేవుడైన యెహోవా నీ కాజ్ఞాపించియున్నాడు గనుక నీవు నీ పూర్ణహృదయ
ముతోను నీ పూర్ణాత్మతోను వాటి ననుసరించి నడుచుకొనవలెను. 17 యెహోవాయే నీకు దేవుడై యున్నాడనియు, నీవు ఆయన
మార్గములయందు నడిచి, ఆయన కట్టడలను ఆయన ఆజ్ఞలను ఆయన విధులను అనుసరించి, ఆయన మాట విందువనియు నేడు
ఆయనతో మాట యిచ్చితివి. 18 మరియు యెహోవా నీతో చెప్పినట్లు నీవే తనకు స్వకీయ జనమైయుండి తన ఆజ్ఞలన్నిటిని గైకొందు
వనియు, 19 తాను సృజించిన సమస్త జనముల కంటె నీకు కీర్తి ఘనత పేరు కలుగునట్లు నిన్ను హెచ్చించుదునని ఆయన సెలవిచ్చి
నట్లు నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత జనమై యుందువనియు యెహోవా ఈ దినమున ప్రకటించెను.

***The covenant between God and the people.*** 26:16 This day the LORD thy God hath commanded thee to do these statutes and judgments: thou shalt therefore keep and do them with all thine heart, and with all thy soul. 26:17 Thou hast avouched the LORD this day to be thy God, and to walk in his ways, and to keep his statutes, and his commandments, and his judgments, and to hearken unto his voice: 26:18 And the LORD hath avouched thee this day to be his peculiar people, as he hath promised thee, and that *thou* shouldest keep all his commandments; 26:19 And to make thee high above all nations which he hath made, in praise, and in name, and in honour; and that thou mayest be an holy people unto the LORD thy God, as he hath spoken.